సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 18 అక్టోబర్ 2024 పేజీలు 8



## ఎటువంటి లోపం ఉండకూడదు

డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేయండి

వర్షపు నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోండి

సెంట్రల్‌లో పర్యటనలో వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

2



# ఉపాధి కల్పన లక్ష్యం

- పరిశ్రమలు ఏర్పాటు చేసి వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుంది
- రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలసి రెవెన్యూ మంత్రి గురువారం కౌతవరంలో 23 లక్షల అంచనా వ్యయంతో ఆధునీకరించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనం ప్రారంభించారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము,,జేసీలతో కలిసి కౌతవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్ పి పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో రెవెన్యూ మంత్రి మాట్లాడుతూ వంద ఏళ్లకు పైగా చరిత్ర గల సబ్ రిజిస్ట్రార్ భవనం ఆధునికరించి ఈరోజు ప్రారంభించుకున్నామని, అదేవిధంగా పిఏసిఎస్ ఆధ్వర్యంలో హెచ్పీసీఎల్ బంక్ ప్రారంభించుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గుడివాడ అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఆర్థిక స్థిరత్వం లేని పరిపాలనతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి మొదటిగా 5 ఫైళ్లపై సంతకాలు చేశారన్నారు.

మిగతా 2లో

## సమిష్టిగా పని చేయండి

పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది

తాడిగడప మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



వివరాలు 2లో...



## క్షిపణి పరీక్ష కేంద్రంతో కృష్ణా జిల్లాకు మహర్దశ

పారిశ్రామిక వేత్త విక్కుర్తి

వివరాలు 7లో

## పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** పల్లెల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గురువారం గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు

మిగతా 2లో...




(మొదటిపేజీ తరువాయి)



## ఉపాధి కల్పన లక్ష్యం

పింఛన్ల 4 వేలకు పెంపు చేయడంతో పాటు, వచ్చే దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ప్రతి పంచాయతీలో గ్రామసభలు పెట్టి 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామపంచాయతీలకు అందించి, సర్పంచుల ఆత్మగౌరవం నిలబెట్టారని అన్నారు.పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులు చేపట్టిన విషయం మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన భూముల అక్రమాలపై గ్రామాల్లో అధ్యయనం చేస్తున్నమని, భూముల సమస్యలు త్వరలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ కావాలని ఎమ్మెల్యే అడిగారని, గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మంత్రి హామీ ఇచ్చారు.గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే రాము సేవలు అభినందనీయం అన్నారు. సూపర్ సిక్స్ కార్యక్రమాలు అమలులో భాగంగా జులై 1 న పింఛన్ల పెంపు అమలు చేసినట్లు, రెండోది దీపావళికి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో దోచుకున్న భూములపై విచారణ జరిపి, వాటికి విముక్తి కలిగించనున్నట్లు తెలిపారు. జిల్లాలో శాసనసభ్యులందరి సహకారంతో బందరు పోర్టు పనులు పూర్తి చేస్తామని, గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.సభకు అధ్యక్షత వహించిన గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము మాట్లాడుతూ కౌతవరంలో ఎన్నడూ లేని గొప్ప మెజారిటీతో గెలిపించిన గ్రామస్తులకు ధన్యవాదాలు, అందరూ కలిసికట్టుగా అభివృద్ధికి సహకరిస్తున్నారని అన్నారు.నియోజకవర్గ కూటమి నాయకులు సురేంద్రబాబు, బూరగడ్డ శ్రీకాంత్, పిన్నమనేని బాబ్జి, వల్లభనేని బాబురావు, మల్లిపెద్ది సుబ్బారావు తదితరులు సభలో మాట్లాడారు. రాష్ట్ర రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డిఐజి రవీంద్రనాథ్, జిల్లా రిజిస్ట్రార్ ఎంఎస్ గోపాలకృష్ణమూర్తి, సబ్ రిజిస్ట్రార్ మధుసూదన్ రావులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో పాల్గొనగా, జిల్లా సహకార శాఖ అధికారి కె చంద్రశేఖర రావు, డివిజనల్ సాకార అధికారి వివి ఫణి కుమార్, హెచ్ పి సీ ఎల్ అధికారులు పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో పాల్గొనగా, ఈ కార్యక్రమాలలో గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం, తాసిల్దార్ బి లోకరాజు, ఎంపీడీవో ఇన్చార్జి సారథి, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మండలం మానికొండ గ్రామంలో రూ.40 లక్షల వ్యయం తో 750 మీటర్ల సీసీ రోడ్డుకు,, తరిగొప్పల గ్రామంలో రూ.27.30 లక్షల వ్యయంతో 420 మీటర్ల సిసి రోడ్డుకు, వేంపాడు గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో 360 మీటర్ల సిసి రోడ్డుకు, చాగంటిపాడు రూ.7.80 లక్షల వ్యయంతో 120 మీటర్లు సిసి రోడ్డుకు, నందమూరు గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో 250 మీటర్ల సిసి రోడ్డుకు, వేమండ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో 350 మీటర్ల సిసి రోడ్డుకు, ఇందుపల్లి గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో 530 మీటర్ల సీసీ రోడ్డుకు, కొయ్యగుర పాడు గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో 450 మీటర్ల సిసి రోడ్డుకు పొనుగుమాడు గ్రామంలో రూ.6.80 లక్షల వ్యయంతో నిర్మించనున్న 105 మీటర్ల సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారం లోకి వచ్చాక రూ. 4500 కోట్ల ను గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేస్తుందని చెప్పారు. అన్ని విషయాల్లో రాష్ట్రాన్ని దిగజార్చిన ఘనత గత పాలకులకే చెందుతుందనీ విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం అభివృద్ధి తో పాటు సంక్షేమాన్ని కూడా అందిస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో పల్లెల రూపు రేఖలు మారనున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, జనసేన గన్నవరం నియోకవర్గం అధ్యక్షులు చలమలశెట్టి రమేష్, జన సేన మండల పార్టీ అధ్యక్షుడు బర్మా భాస్కర్, యడ్లపల్లి సాయి, అజీజ్, రవి బాబు, నాగేశ్వర రావు, దాదా, రాజ్ కుమార్, రవీంద్ర, నాగబాబు, శివ, నాగ మల్లేశ్వరరావు, రమేష్, సుబ్బారావు, పోతు రాజు, సాయి, అనిల్, గోపి, నాగభూషణం, శ్రీను, జనార్దన్ రావు, లక్ష్మణ రావు, తుమ్మల రఘు, బెనర్జీ, రాంబాబు, యోహాను, ప్రసాద్, కృష్ణ ప్రసాద్, జయ పాల్, సతీష్, శివ, సాంబయ్య, పైడేశ్వరరావు, సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు, నాయకులు, కూటమి నేతలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి లోపం ఉండకూడదు





**డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేయండి**

**వర్షపు నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోండి**

**సెంట్రల్‌లో పర్యటనలో వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య నివారణలో ఎటువంటి లోపం ఉండకూడదని గురువారం ఉదయం పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. అజిత్ సింగ్ నగర్, బుడమేరు వంతెన, ఇందిరా నాయక్ నగర్ పరిసర ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బుడమేరు కెనాల్ బండ్ పరిశుభ్రపరిచి, బుడమేరు కాలువలో ఉన్న గుర్రపు డెక్కలను తీసి ప్రజలకు ఎటువంటి వ్యాధులు బారిన పడకుండా ఉండేందుకు డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సింగ్ నగర్ ఫ్లైఓవర్‌లో ఉన్న మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసి, ఫ్లై ఓవర్ పైన ఎటువంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదుపరి ఇందిరా నాయక్ నగర్ పరిసర ప్రాంతాలు పర్యటించి, పారిశుద్ధ్య నిర్వాహణ సరిగ్గా లేక గమనించి, అధికారులపై ఆగ్రహించారు. ఆ ప్రాంతంలో ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉండటం గమనించి, ఖాళీ స్థలాలలో వర్షపు నీరు నిలువ ఉన్నచో, ఆ నీటిని మిషన్లతో తీయించి, వ్యర్థాలను తొలగించి, వర్షపు నీరు నిలువ లేకుండా ఉండేటట్టు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న పారిశుద్ధ్య నిర్వహణ సరిగ్గా జరగాలంటే ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటరీ శాఖల సిబ్బంది సమన్వయంతో పని పనిచేయాలని అలా ప్రతి డివిజన్లో సమన్వయంతో పని చేస్తే నగర పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచవచ్చని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, యస్ ఈ (వర్క్స్) పి సుబ్రహ్మణ్యం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమిష్టిగా పని చేయండి





**పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది**

**తాడిగడప మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి**

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**పెనమలూరు మేజర్ న్యూస్ :** అధికారులందరూ సమిష్టిగా పనిచేస్తూ తాడిగడప మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. గురువారం ఉదయం పెనమలూరు మండలం, తాడిగడపలోని బందరు రోడ్డు ప్రధాన రహదారి పక్కన ఉన్న ద్వారక హోటల్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ పెనమలూరు నియోజకవర్గ శాసన సభ్యులు బోడే ప్రసాద్ తో కలసి తాడిగడప మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన సమస్యలను కలెక్టర్ కు వివరించారు. మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, దీనికి తోడు పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని తెలిపారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణకు 328 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారని, పెరిగిన జనాభాకు అనుగుణంగా పనులు సజావుగా సాగేందుకు అదనంగా మరో 75 మంది సిబ్బందిని కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అందుకు తగిన ఫైల్ సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. అదేవిధంగా ప్రస్తుత కార్యాలయాలన్నీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు చేయాలని, హౌస్ హోల్డ్ అసెస్మెంట్ రూపొందించడానికి కొన్ని రోజులపాటు సచివాలయ ఉద్యోగులను కేటాయించాలని శాసనసభ్యులు కోరారు. మున్సిపాలిటీకి ఎన్నికలు జరగకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు కాలేదని, మున్సిపాలిటీ అభివృద్ధికి సరైన ఆదాయ వనరులు లేవని, ఈ నేపథ్యంలో తక్షణమే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి, నీటి, ఆస్తి పన్నులను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొత్త అంచనాలు తయారు చేసేందుకు సచివాలయ సిబ్బందిని కేటాయిస్తున్నట్లు తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలో ఆదాయ వనరులను బలోపేతం చేసుకునేందుకు అధికారులు, సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పన్నుల విషయంలో డీఫాల్టర్లను గుర్తించి ప్రతి ఒక్కరి నుంచి అన్ని పన్నులు వసూలు చేయాలన్నారు. వారు చెల్లించే పన్నులను తిరిగి మున్సిపాలిటీ అభివృద్ధికే ఉపయోగిస్తున్నారన్న విషయాన్ని గుర్తుచేసి సకాలంలో పన్నులు చెల్లించే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు. బందరు రోడ్డు ప్రధాన రహదారి పక్కన డ్రైనేజీని సక్రమంగా నిర్మించాలని, అందుకు అవసరమైన అంచనాలను రూపొందించి సమర్పించాలని జాతీయ రహదారుల అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి సూచించారు. అనధికారిక లేఅవుట్లపై దృష్టి సారించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఏర్పాటు చేస్తే అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.బహిరంగం లేదా ప్రైవేట్ స్థలాల్లో చెత్త వేసే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి చర్యలు తీసుకోవాలని, చెత్త నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పారిశుధ్యంపై వారి ఆలోచన విధానంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం పారిశుధ్య సిబ్బందిపై ఉందన్నారు. అనంతరం ఆయన స్థానిక శాసనసభ్యులతో కలిసి తులసీ నగర్, కానూరు వృద్ధుల ఆశ్రమం రోడ్డులోని డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో ముందుగా ఆయన గురువారం వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని స్థానిక శాసన సభ్యులతో కలిసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ అధికారి బిఎస్ హేలా షారోన్, తాడిగడప మునిసిపల్ కమిషనర్ పి భవానీ ప్రసాద్, తహసిల్దార్ గోపాల్ కృష్ణ, స్థానిక నాయకులు అనుమోలు ప్రభాకర్, ఇతర అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# తరుణ్, శ్రియా శరణ్ సందడి చేసిన జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 2

### ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!




**అమరావతి, అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** తెలుగు ప్రేక్షకులకు నిరంతరం వినోదాన్ని అందించే ఛానల్ జీ తెలుగు. నటీనటులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగానే 2024 సంవత్సరానికిగానూ ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్సును ఘనంగా నిర్వహించింది. టాలీవుడ్ ప్రముఖులు, జీ తెలుగు తారల సందడితో కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమం మొదటి భాగం ఇప్పటికే ప్రసారం కాగా, రెండో భాగాన్ని ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. ఈ మెగా ఈవెంట్ పార్ట్-2ను ఈ శనివారం మీముందుకు తెచ్చేందుకు సిద్ధమైంది. అలరించే ప్రదర్శనలు, హృదయాన్ని హత్తుకునే క్షణాలు, మరపురాని అనుభవాలతో తెలుగు టెలివిజన్ స్ఫూర్తిని ప్రతిబింబించే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2 అక్టోబర్ 19 సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానుంది. తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్ 2 మరోసారి వారిని అలరించేందుకు సిద్ధమైంది. ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, వర్షిణి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆషిక, సౌందర్యల అద్భుతమైన ప్రదర్శనతో అన్ని సీరియల్ కుటుంబాల ప్రత్యేక ఎంట్రీతో ఘనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మేఘసందేశం సీరియల్ నటి భూమి నృత్య ప్రదర్శన ఈవెంట్కి మరింత సంప్రదాయ కళను తీసుకొచ్చింది. యాంకర్ వర్షిణి జీ హీరోలందరితో కలిసి అద్భుతమైన మాస్ డాన్స్తో వీక్షకుల్లో ఉత్సాహం నింపింది. టాలీవుడ్ లవ్లీ పెయిర్ తరుణ్, శ్రియ శరణ్ ఎంట్రీ షో మరింత ఆహ్లాదంగా సాగింది. శ్రియ సినిమాల్లోని ప్రసిద్ధిగాంచిన సన్నివేశాలను డ్రామా జూనియర్స్ పిల్లలు రీక్రియేట్ చేసి నవ్వులు పూయించారు. తరుణ్తో జీ తెలుగు తారల అల్లరి, శ్రియ డాన్స్ ఫెర్ఫామెన్స్ షోకి హైలెట్గా నిలిచాయి. స్నేహం ప్రత్యేకతను తెలిపేలా సాగిన సరిగమప సీజన్ 16 కంటెస్టెంట్ల అద్వితీయ ప్రదర్శన ఈ వేదికపై జరిగిన అత్యంత మధురమైన క్షణాలలో ఒకటిగా ఉండబోతోంది. అన్ని సీరియల్స్ లోని జంటలు పాల్గొనే వినోదాత్మక "గెస్ ది డ్రింక్" గేమ్ సరదాగా సాగింది. మేఘసందేశం నటీనటులు శ్రీకృష్ణుని స్మరిస్తూ అందించిన ప్రత్యేక ప్రదర్శన అందరినీ అలరించింది. ఉత్తేజకరమైన, వినోదభరితమైన, భావోద్వేగభరితమైన ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మీ ప్రియమైన తారలు వారి అసాధారణ ప్రతిభ, సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రశంసిస్తూ ప్రతిష్ఠాత్మక జీ కుటుంబం అవార్డులు 2024 అందుకున్న క్షణాల్లో జీ తెలుగు వేదికగా మీరూ భాగంకండి!

# యువ సంగం కోసం దరఖాస్తు ఆహ్వానం

### దరఖాస్తులు స్వీకరణకు ఆఖరి తేదీగా 21

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్బీ) కార్యక్రమం కింద విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమం అయిన యువ సంగంలో పాల్గొనడానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్టు అని విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి తెలిపారు. కార్యక్రమం ద్వారా భారతదేశం అంతటా వేలాది మంది యువతకు తమ రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కలుగుతుందన్నారు. ఇది యువసంఘం యొక్క 5వ దశ అన్నారు. ఆన్లైన్లో రిజిస్ట్రేషన్లు 21 అక్టోబర్, 2024 వరకు తెరిచి ఉంటాయని, 18-30 సంవత్సరాల వయస్సు కలిగి, ఆసక్తి గల అభ్యర్థులు, ప్రధానంగా విద్యార్థులు, ఎన్ఎస్ఎస్/ఎన్ వైకేఎస్ వాలంటీర్లు, ఉపాధి/స్వయం ఉపాధి పొందిన వ్యక్తులు మొదలైనవారు గడువు కంటే ముందే యువ సంఘం పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చునన్నారు. ఆన్లైన్ కోర్సులు, నైపుణ్యాభివృద్ధి సంస్థలలో నమోదు చేసుకున్న వారితో సహా క్యాంపస్ వెలుపల అభ్యసించే యువత కూడా నమోదు చేసుకోవచ్చునని చెప్పారు. "దాదాపు 5-7 రోజుల పాటు జరిగే ఈ పరివర్తన ప్రయాణం ద్వారా విద్యార్థులు, యువ నిపుణులు దేశం గురించి, దాని ప్రజల గురించి, తమ గురించి కూడా తెలుసుకోవడానికి ఇది ఒక ఉత్తేజకరమైన అవకాశం గా నిలుస్తుందన్నారు. పాల్గొనే అభ్యర్థులు, భారతదేశ వైవిధ్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి, సాంస్కృతిక-సామాజిక సారూప్యతలను, సవాళ్లను గుర్తించడానికి, సమస్యలను పరిష్కరించడానికి లేదా వారి వృత్తిపరమైన/విద్యా రంగాల నైపుణ్యం ద్వారా అవకాశాలను పొందేందుకు సమగ్ర పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి యువసంఘం అనుమతిస్తుందన్నారు. పలు ప్రాంతాలను గురించి తెలుసుకోవటం, అవగాహన మెరుగుపరుచుకోవడం ద్వారా భారతదేశంలోని వివిధ ప్రాంతాల మధ్య సంబంధాలను మరింతగా పెంచడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు. యువ సంగం పర్యటనల ద్వారా, దీనిలో పాల్గొనేవారు స్థానిక వారసత్వం, భౌగోళికం, అభివృద్ధి మైలురాళ్ళు, వారి జత రాష్ట్రాలు ఇటీవల సాధించిన విజయాలను లోతుగా తెలుసుకుంటారన్నారు. ఐదు విస్తృత ప్రాంతాలలో పలు రకాలుగా అవగాహన మెరుగుపరుచుకోవడానికి ప్రోత్సహించబడుతుందని, - పర్యాటకం, సాంప్రదాయాలు, అభివృద్ధి, ప్రజల నడుమ అనుసంధానం, టెక్నాలజీ తదితర అంశాలపై అనుభవపూర్వకమైన అభ్యాసం కి తోడ్పడుతుందని చెప్పారు.

# సీఆర్ ఫౌండేషన్ సేవలు మరింత విస్తరిస్తాం

### ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కే.నారాయణ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ సేవలు మరింత విస్తరించి పేద ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కే. నారాయణ పేర్కొన్నారు గురువారం కృష్ణాజిల్లా చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రం ను ఆయన పరిశీలించారు. అక్కడ జరుగుతున్నసేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కొండాపూర్లో ఐదు ఎకరాల విస్తీర్ణంలో సి ఆర్ ఫౌండేషన్ నడుస్తుందని తెలిపారు. 85 గదులు, రెండు డార్మెటీరిలలో పేదవారికి ఆరోగ్య కేంద్రాలను, ఉపాధి శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలకు ఉపాధిలో శిక్షణ కార్యక్రమాల నిర్వహిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా పయనించేందుకు సి ఆర్ ట్రస్ట్ కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు 15 వేల మందికి ఉపాధిలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రం విడిపోయిన నేపథ్యంలో ఇదే తరహాలో ఆంధ్ర రాష్ట్రంలో సీఆర్ ఫౌండేషన్ స్థాపించి ఇక్కడ కూడా సేవలను విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రాన్ని సి ఆర్ ఫౌండేషన్కు అనుసంధానం చేసి అభివృద్ధి చేసే దిశగా ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. ఈ ప్రాంతంలో పుట్టిన చంద్ర రాజేశ్వరరావు జాతీయస్థాయిలో గుర్తింపు పొందారని, పేద ప్రజల పక్షాన నిలిచారని గుర్తు చేశారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలతోపాటు స్వచ్ఛంద సంస్థలు సైతం పాటుపడాలన్నారు. జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న వృద్ధులను చివరి దశలో ఆదుకునేవారు కరువతున్న తరుణంలో సి ఆర్ ఫౌండేషన్ వారికి అండగా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు నారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు అక్కినేని చంద్రరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, మహిళా సమైక్య జిల్లా నాయకులు మల్లు పెద్ది రత్నకుమారి, కంఠం నేని జ్యోత్స్న దేవి,పార్టీ నాయకులుమల్లు పెద్ది అజయ్, మల్లు పెద్ది బోసు, కొల్లూరి శ్రీధర్, నాగమల్లి, గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దనే ఎల్వీపీఈఐ నేత్ర సంరక్షణ సేవలు ప్రారంభం



**విజయవాడ మేజర్ న్యూస్ :** రోగుల ఇంటివద్ద సమగ్ర నేత్ర సంరక్షణను ప్రత్యక్షంగా అందించే ఉద్దేశ్యంతో "ఎల్విపిఇఐఏ హోమ్" అనే పేరుతో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) నేత్ర వైద్య సేవలు ప్రారంభించింది. ఈ మేరకు ఎల్వీపీఈఐ స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ తో భాగస్వామ్యం చేసుకుంది. ఈ సందర్భంగా ఎల్విపిఇఐ ప్రతినిధి డా ప్రశాంత్ గర్గ్, స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ ప్రతినిధి కరుణా భాటియా మాట్లాడుతూ ముఖ్యంగా వృద్ధులు, చలన సంబంధిత సమస్యలున్నవారికి నాణ్యమైన కంటి ఆరోగ్య సంరక్షణ అందుబాటును వృద్ధి చేయడానికి "సీయింగ్ ఈజ్ బిలీవింగ్" కార్యక్రమంపట్ల బ్యాంక్ నిబద్ధతలో ఈ కార్యక్రమం ఒక కీలక భాగం అన్నారు. వృద్ధుల సంరక్షణలో పెరుగుతున్న డిమాండ్ తీర్చడానికి, సాంప్రదాయక ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలపై ఒత్తిడిని తగ్గించడానికి ఎల్విపిఇఐ ప్రాంగణంలు నుంచి నడపబడే ఎల్విపిఇ ఐఏహోమ్ వంటి వినూత్న ఆరోగ్య సంరక్షణా నమూనాలు కీలకమైనవిగా చెప్పారు. ఎల్విపిఇఐఏహోమ్ సేవలు సంస్థకు ఒక ఫోన్ కాల్ ద్వారా షెడ్యూల్ చేసుకోవచ్చునని, దాని తరువాత శిక్షణపొందిన ఒక విజన్ టెక్నీషియన్ లేదా ఆప్టోమెట్రిస్ట్ రోగి ఇంటిని సందర్శించి, ఒక సమగ్ర కంటి పరీక్ష చేస్తారని తెలిపారు.

## టొయోటా నుంచి అర్బన్ క్రూయిజర్ టైజర్ లిమిటెడ్ ఎడిషన్




**గుంటూరు మేజర్ న్యూస్ :** పండుగ ఉత్సాహానికి మరింత సంతోషం జోడిస్తూ, టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) తమ అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్ అర్బన్ క్రూయిజర్ టైజర్ యొక్క లిమిటెడ్ ఎడిషన్ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ఎడిషన్, స్టైల్, ప్రీమియంనెస్ని మెరుగుపరచడంపై దృష్టి సారించి రూపొందించబడింది. కస్టమర్లకు మరింత ఆనందం ఇస్తూ ఈ పరిమిత ఎడిషన్ రూ. 20,160 విలువ కలిగిన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజీతో వస్తుంది.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యం లో గురువారం 2,4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 17 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు 6 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున 11 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## ప్రజల వినతి పత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ, అక్టోబర్ 17, మేజర్ న్యూస్:** మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వినతులు ఏపీ హోం విపత్తుల నిర్వహణ శాఖామాత్యులు వంగలపూడి అనితతో కలిసి నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వీకరించారు. తెలుగుదేశం పార్టీ శ్రేణుల సమస్యలు విని వాటిని పరిష్కరించడం కోసం వారి నుండి వినతులు స్వీకరించారు.అర్జీలపై సంబంధిత అధికారులతో మంత్రి అనిత, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడారు. వినతుల పరిష్కారం కోసం ఆయా శాఖలకు పంపించే విధంగా చర్యలు తీసుకున్నారు.

# ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి




**భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి**

**పథకాలు అమలు, నిర్మాణానికి ఉచిత ఇసుక వెంటనే ఇవ్వాలి**

**ఎమ్మెల్యేకి వినతి పత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు**

**జగ్గయ్యపేట, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ స్వగృహంలో సిఐటియు నాయకులు కలిసి ఆయనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో భవన కార్మికులకు ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని వెంటనే అమలయే విధంగా కృషి చేయాలి అని తాతయ్య ను కొరారు. భవన కార్మికుల సంక్షేమ బోర్డును అమలు అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. భవన కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. నిర్మాణానికి ఉచిత ఇసుక ఇవ్వాలన్నారు. జిల్లాలో సుమారు 1.50 లక్షల మంది భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఇసుక క్వారీలు ఆపివేసి కార్మికులకు పనులు లేకుండా చేశారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా గత అనేక సంవత్సరాలుగా అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆపేస్తూ 1214 మెమో జారీచేసింది. ఫలితంగా లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొన్న నిర్మాణ కార్మికులు తెలుగుదేశం కూటమికి భారీ విజయం చేకూర్చారు. ఈ విషయాన్ని అనేక సందర్భాల్లో రాష్ట్రంలో మంత్రులుగా ఉన్న వారు బహిరంగంగానే ప్రకటించారు. అయినా నేటికీ సంక్షేమబోర్డు పథకాల పునరుద్ధరణ విషయం మాట్లాడటంలేదు. ఉచితంగా ఇసుక అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తున్నప్పటికీ రవాణా ఛార్జీల పేరుతో గతంలో ఉన్న రేట్ల కన్నా అధికంగా అవుతుంది. ఈ భారాన్ని భరించలేక చిన్న, మధ్యతరగతి నిర్మాణదారులు నిర్మాణాలు అర్ధంతరంగా ఆపివేస్తున్నారు. ఫలితంగా భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకుండా పోయాయి. ప్రభుత్వం ఇసుక పాలసీని సమీక్ష చేసి ధరలు అందుబాటులో ఉండేలాగా, అవసరమైన వినియోగదారులకు ఇసుక వెంటనే సరఫరా జరిగేటట్లుగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల వలన లక్షలాది కుటుంబాలు ముంపుకు గురయ్యారు. వీరిలో నిర్మాణ రంగ కార్మికులు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. వీరంతా పనులు లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముంపుకు గురైన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం, పని దొరికే వరకు సంక్షేమబోర్డు ద్వారా జీవన భృతి చెల్లించాలని కోరుతున్నామన్నారు. మెమో నెం.1214ను రద్దు చేసి సంక్షేమబోర్డును పనిచేయించి పథకాలను కొనసాగించాలి. జిల్లాలోని క్వారీల న్నింటిని తెరిచి ఉచితంగా ఇసుక అందించేందుకు చర్యలు తీసుకోవాలి. స్థానికంగా వున్న మున్నేరు, వాగుల్లో కూడా ఇసుక తవ్వుకోడానికి అనుమతి ఇచ్చి అందరికీ ఇసుక అందుబాటులోకి తీసుకురావాలి. నిర్మాణదారులపై ఆర్థికభారం లేకుండా చూడాలి సంక్షేమబోర్డు క్లయిమ్లుకు ఇచ్చే పరిహారాలు పెంచాలి. నూతన పథకాలు ప్రవేశపెట్టాలి వరద వలన ముంపుకు గురైన కార్మికులకు నష్టపరిహారం, పనులు కోల్పోయిన వారికి సంక్షేమబోర్డు ద్వారా భృతి ఇవ్వాలి అని సిఐటియు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ గౌస్ మియా, బి.రాము నాయకులు ఎస్. రామనాధం, కె.రవి,కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## వరద బాధిత కుటుంబాలకు నూతన వస్త్రాలు పంపిణీ

**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం, ఎలుకపాడు గ్రామంలో సిబిసిఎన్ సి పాస్టర్స్ కాన్ఫరెన్స్ వెస్ట్ ఉయ్యూరు ఫీల్డ్ చర్చస్ అండ్ అవనిగడ్డ ఫీల్డ్ చర్చస్ ల సహకారంతో 120 మంది వరద బాధిత కుటుంబాలకు చీర, టవల్, దుప్పటి, లుంగీలను గురువారం పంపిణీ చేశారు. సిబిసిఎన్ సి చర్చి పాస్టర్ మున్నంగి నిరీక్షణరావు, బ్రదర్ నిత్యానందం పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో సి బి సి ఎన్ సి ఉయ్యూరు ఫీల్డ్ అధ్యక్షులు, పాస్టర్స్ కాన్ఫరెన్స్ ట్రెజరర్ రెవ ఫాదర్ తిరివీది పీటర్ ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులకు సహాయం అందించటంలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సేవ సంస్థలు కూడా ముందు రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికీ తమ ఫీల్డ్ తరుపున 300 మంది వరద కుటుంబాలకు సాయం అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎం.నిరీక్షణరావు, పెద్దలు అమృత రాజు, రమేష్, శిఖమణి, యెహోషువ, శిఖామణి, దాసు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్ల మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 33/11కేవీ గన్నవరం సబ్ స్టేషన్, 33/11 కె.వి కేసరపల్లి సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. ఈ రోజు ఉదయం 08:00 గంటల నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ ఎస్ పి డి సి ఎల్ గుణదల కార్య నిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు (కేసరపల్లి సబ్ స్టేషన్ పరిధిలో) కేసరపల్లి మొత్తం ఏరియా. ఎస్ఎల్వి విల్లాస్, అప్పారావుపేట, అజ్జంపూడి, బుద్ధవరం, భూతిమిల్లిపాడు జక్కుల నెక్కలం జగనన్న కాలనీ. వియన్ పురం కాలనీ. (గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో టైం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉండని ప్రాంతాలు) మర్లపాలెం, చిన్నఅవుటపల్లి, మేఘన రోడ్డు, వేంగుంట, కాటా, ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యాపార వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

## బీసీ సంక్షేమ సంఘం తరపున చంద్రబాబుకు ధన్యవాదాలు



**నందిగామ, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, బిసిలకు రక్షణ చట్టం గురించి చర్చ మెదలు పెట్టినందుకు బిసి మంత్రిలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి యలగాల నూకానమ్మ ధన్యవాదములు తెలిపారు. గురువారంనాడు పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ ఈ రక్షణ చట్టం వల్ల బడుగు బలహీన వర్గాల వాళ్ళని కులం పేరుతో తిట్టే వాళ్ళ హేళన చేసే వాళ్ళగుండెల్లో రైళ్లు పరిగెట్టాలి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుసుకున్న ఈ గొప్ప నిర్ణయానికి కృతజ్ఞతలు ధన్యవాదములు అన్నారు.బీసీలకు రక్షణ అంటే జనాభా దామాషాగా రాజకీయ, నామినేటెడ్, అధికార, న్యాయ పదవుల్లో 56% ప్రాతినిధ్యం ఉండాలి. ఉన్న రిజర్వేషన్లు తూట్లు పొడవకుండా తూ.చ తప్పక అమలు చేయాలి. 56%మున్న బీసీ లకు సుమారుగా ఏదో నంక అవకాశాలు కు పరిమితం చేసి దశాబ్దాలుగా అన్యాయం జరుగుతున్న పరిస్థితి నెలకొంది. ఉద్యోగ,ఉపాధి,పారిశ్రామిక రంగాలలోనూ అంతే ప్రాతినిధ్యం కల్పించాలి.ప్రతీ పార్టీ కూడా ఎమ్మెల్యే, ఎంపీ,ఎమ్మెల్సీ, మంత్రులు పదవులలో 56% బీసీ నాయకులు ను ప్రాతినిధ్యం కల్పించాలి. బీసీ స్టడీసర్కిల్ లు, చిన్న మధ్య తరహా పరిశ్రమల శిక్షణ, రాయితీలతో ఋణ మంజూరు, ప్రతీ జిల్లా కూ బీసీభవన్ లు ఏర్పాటు చేసి విద్య, ఉపాధి,విజ్ఞాన కేంద్రాలుగా తీర్చబదాలి. యూనివర్సిటీలు, ప్రభుత్వ పాఠశా లలో,కాలేజీ లలో సంక్షేమ హాస్టళ్ళు లో సరైన వసతులు కల్పన, కొరత లేకుండా సిబ్బంది నియామకం, నూతన కోర్సులు ప్రవేశపెట్టి బలోపేతం చేయాలి.ముఖ్యంగా బీసీల పై దాడులు,దౌర్జన్యాలపై, ఆస్తుల సంరక్షణ పై ప్రత్యేక నిబంధనలతో చట్టం రూపొందించి అమలు చేయాలి అన్నారు.

# ఉచిత్ర నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్17, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ అన్నారు. నేత్ర వైద్య శిబిరాన్ని శ్రీ మారుతి రైస్ ట్రేడర్ అధినేత పొట్లూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ హనుమాన్ రైస్ ట్రేడర్స్ అధినేత పొట్లూరి సీతారాంప్రసాద్, పొట్లూరి శ్రీరామ్ మూర్తి, మున్నంగి శేషగిరిరావు, ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ సహకారంతో శంకర గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, రిసెర్చ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో శంకర గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, రీసెర్చ్ సెంటర్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ ఇవాన్ శిబిరంలో 100 మందికి చూపు నిర్ధారణ పరీక్షలు, రిఫ్రాక్షన్ (కళ్లజోడు పరీక్ష), శుక్లము నిర్ధారణ పరీక్షలు, షుగర్, బి.పి ఉన్నవారికి ప్రత్యేక కంటి (రెటీనా) పరీక్షలు, ఎక్కువ కాలం తలనొప్పితో బాధపడుతున్న వారికి ప్రత్యేక పరీక్షలు శుక్లము ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితముగా మందులు యన్.టి.ఆర్ వైద్య సేవ, ఈ హెచ్ ఎస్ పథకం ద్వారా ఉచితముగా ఆపరేషన్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శంకర గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, రీసెర్చ్ సెంటర్ పి ఆర్ ఓ మురళీకృష్ణ అనిల్, రంగయ్య అప్పారావుపేట గ్రామ సర్పంచ్ కాకొల్లు అన్నామణి, ఉప సర్పంచ్ నలిబోయిన శ్రీనివాసరావు, లింగం శ్రీధర్, ఆలూరి బాబు, కొల్లిపర శ్రీనివాస్, కొమ్మినేని శివ, రాజా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు చేశాడని మామిడిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




**పెడన,మేజర్ న్యూస్:** పెడన పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్ గా, తన సతీమణి మున్సిపల్ చైర్పర్సన్ గా ఎంతో మర్యాదలు పరువు ప్రతిష్టలు సంపాదించుకున్న తనపై లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తూ వార్తాపత్రికలలో అసత్య వార్తలకు కారణమైన మామిడి సత్యనారాయణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు కటకం. బాబు దుర్గ వెంకట వరప్రసాద్ మామిడి సత్యనారాయణ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తన అనుచరులతో, ఆర్యవైశ్య సంఘం సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ పెడన పట్టణంలో గత 15 సంవత్సరాల పైనుండి రాజకీయ నాయకుడిగా మున్సిపల్ కౌన్సిల్ సభ్యుడుగా తన సతీమణి పురపాలక సంఘ చైర్పర్సన్ గా కొనసాగుతూ ఉన్నామని ఎప్పుడు ఎవరి వద్ద నుండి కూడా ఎటువంటి ఆరోపణలు లేకుండా ఎంతో గౌరవం మర్యాదలు సంపాదించుకున్నామని ఇప్పుడు తనపై అసత్య ఆరోపణలు మామిడి సత్యనారాయణ చేయడం సమంజసం కాదని దీనిపై పట్టణంలో తనకున్న పరువు ప్రతిష్టలపై భంగం కలిగిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అతని వెనుక కొంతమంది రాజకీయ నాయకుల ప్రోత్సాహం ఉండే ఉంటుందని తనపై ఏదో విధంగా దురద జల్లాలని ప్రయత్నంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ సత్యనారాయణ ను కోరారు. ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన కటకం వెనుక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లూరి సత్యనారాయణ( చిన్న ), ప్రముఖ వ్యాపారవేత్త తమ్మన సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కాజా, వైసిపి నాయకులు కోమట్ల అనిల్, రౌతుల అన్నవరం, వన్నం రామారావు, హనీఫ్ ఖాన్, మామిడి నరసింహారావు, తదితరులు ఉన్నారు.

# పంచాయితిలలో పల్లె పండుగ కార్యక్రమం



మచిలీపట్నం మేజర్ న్యూస్ : రుద్రవరం, గుండుపాలెం, చిన్నపురం, గ్రామ పంచాయితీలలో కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్ష్యుడు కుంచె దుర్గా ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి కాగిత వెంకటేశ్వరరావు,క్లస్టర్ ఇన్చార్జి తలారి సోమ శేఖర్, రావు, అధ్యక్షతన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 3 వ రోజు రోడ్ నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమం గత 14 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు వారం రోజుల పాటు నిర్వహించనున్నారు. రూ.,4,500 కోట్ల నిధులతో 30 వేలకుపైగా పనులు చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది ఇందులో సీసీ రోడ్స్, బీటీ రోడ్స్, ప్రభుత్వ భవనాలకు ప్రహరీ గోడ, సీసీ డ్రైనేజీలు, గోకులాలు మొదలగు పనులకు నిధులు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా గత ప్రభుత్వం రోడ్ల విషయంలో అలసత్వం వహించింది,కానీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన కొన్ని రోజుల వ్యవధి లోనే అన్ని గ్రామ పంచాయితీలలో ఒకే రోజు గ్రామ సభలు పెట్టి ప్రజల చేత వారికి అవసరమైన పనులను గుర్తించి,ప్రజలకు అధికారం ఇచ్చి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించింది అని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సదరు కార్యక్రమునకు నీలం రామకృష్ణ, నీలం రమేష్,శ్రీను, పుమాటీ బసవ శంకర రావు,మైనేని రాజేంద్ర రావు,కాగిత గోపాలరావు,నిరంజనారావు, పున్నారావు, సత్యనారాయణ, రామకృష్ణ తదతరులు పాల్గొన్నారు.

## పసికందు ప్రాణాలు కాపాడిన ప్రజా దర్బార్



**జగ్గయ్యపేట,అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** పట్టణంలో సత్యనారాయణపురం నకు చెందిన చదల వెంకట మహేశ్వర రావు దంపతులకు పుట్టిన శిశువుకు 14 రోజులకే జ్వరం వచ్చి ప్రాణాపాయ స్థితి ఏర్పడింది. గత నెలలో శిశువుకు ప్లేట్లెట్స్ పడిపోయి పరిస్థితి విషమించడంతో కొంతమంది సూచన మేరకు మెరుగైన చికిత్సకు విజయవాడలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తీసుకువెళ్లారు. చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్న గిరిజన కుటుంబానికి చెందిన మహేశ్వరరావుకు ఏం చేయాలో పాలుపోక గత నెల 28వ తేదీన మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి వెళ్లి మంత్రి నారా లోకేష్ ని కలిసి ఆదుకోవాలని అభ్యర్థించారు.దీంతో తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్ వైద్యానికి అవసరమైన సాయాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి (ఎల్ ఓ సి )నుండి అందించి పసికందు ప్రాణాలు నిలిపారు. విజయవాడ వైద్యశాలలో చికిత్స పొందిన పసిబిడ్డ పూర్తి ఆరోగ్యంగా ఇంటికి చేరాడు.ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ వార్డు ఇన్చార్జ్ పితాని శ్రీనాథ్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గురువారం వారి గృహానికి వెళ్లి పసిబిడ్డను చూసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా దర్బార్ ద్వారా ఎంతో మంది పేదల కష్టాలు తీరుతున్నాయని అన్నారు.పేదల ఆరోగ్యానికి వరంల ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ కి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రతన్‌టాటాకు ఘన నివాళులు



**కోడూరు, మేజర్ న్యూస్ :** భారత పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటా కు ఘన నివాళులు బండే భూషయ్య జయలక్ష్మి కళాపీఠం అధ్యక్షులు అధ్యక్షులు బండే శేషగిరిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోడూరు ప్రధాన సెంటర్లోని రామాలయం దగ్గర భారత దిగ్గజం రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు బండే శేషగిరిరావు మాట్లాడుతూ ఎంత ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం రతన్ టాటా లక్షణమని భారతదేశానికి అనేక రకాలుగా సేవలు అందించిన రతన్ టాటా ని కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు ఆర్యవైశ్య ప్రముఖులు అన్నం వెంకట సుబ్బారావు మాట్లాడుతూ యువతీ యువకులు ఆయనని స్ఫూర్తిగా తీసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రతన్ టాటా అభిమానులు కళాకారులు పాల్గొన్నారు.

## దుర్గమ్మను కొలిస్తే సకల శుభాలు చేకూరతాయి



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** బంటుమిల్లి శ్రీ కనక దుర్గమ్మ తల్లిని నమ్మి కొలిస్తే భక్తులకు సకల శుభాలు చేకూరుతాయని అమ్మవారు ఎల్లప్పుడూ భక్తులను కాపాడుతుందని దుర్గమ్మ తల్లి సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి పేర్కొన్నారు. గురువారం బంటుమిల్లి కనక దుర్గమ్మ తల్లి 35వ వార్షికోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి రోజున 1989 వ సంవత్సరములో శ్రీ కనక దుర్గమ్మ తల్లి విగ్రహాన్ని ఆలయ ధర్మకర్త గరికిపాటి కూనారావు, సీతా మహాలక్ష్మి దంపతులు జైపూర్ నుండి తీసుకుని వచ్చి బంటుమిల్లి తాలూకా కార్యాలయం సమీపంలో ప్రతిష్టించారు. కనక దుర్గమ్మ 35 వ వార్షికోత్సవం సందర్భంగా కనక దుర్గమ్మ సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ ఎస్.ఆర్. దంపతుల పేరుతో ఆలయ అర్చకులు కస్తూరి మోహన్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్.ఎస్.ఆర్. కుటుంబ సభ్యులు పంపిన స్వీట్స్ భక్తులకు పంపిణీ చేశారు. ఇలా వుండగా దశరా ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

## మద్యం షాపులను గుడి, బడి, ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేయవద్దని సీపీఐ పార్టీ వినతి



**జగ్గయ్యపేట,అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** మండలంలో తహశీల్దార్,పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కి ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం షాపులను ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ మాట్లాడుతూ ప్రభుత్వ మద్యం షాపులను గుడి,బడికి, ఆసుపత్రి, ప్రజల నివాస ప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని వారు తెలియజేశారు.నియోజకవర్గంలో మద్యం షాపులను ఏర్పాటు చేసిన మద్యం త్రాగడానికి సిట్టింగ్ ఏర్పాటు చేయవద్దని ఆయన అధికారులను కోరారు.ప్రభుత్వ నిబంధనలను అమలు చేయక పోతే ప్రజా పక్షాన సమస్య పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ సందర్భంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ బి గురవయ్య మాట్లాడుతూ మద్యం షాపులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుపేలాగా చర్యలు తీసుకుంటామని అన్నారు. దీనిని ఎవ్వరు వ్యతిరేకించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు,మెటికల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## కళావేదిక ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** పట్టణంలో జి.వి.జే జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్‌లో పూర్ణానంద బాదే సత్యనారాయణ, వీరమ్మల పేరున కళావేదికను వీరి కుమారుడు బాదే నాగేశ్వరరావు, రత్నమాల దంపతులచే నిర్మాణం చేపట్టారు. గురువారం కళావేదిక ప్రారంభోత్సవ మహోత్సవంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్యఅతిథిగా పాల్గొని కళావేదికను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కళా వేదిక దాత బాదే నాగేశ్వరావు దంపతులను ఎమ్మెల్యే శ్రీరాం (తాతయ్య) సన్మానించారు. అనంతరం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి వెంకట్రావు, పితాని శ్రీనాథ్, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ ఇంజన్లకు నష్టపరిహారం చెల్లించాలి



**నందివాడ, మేజర్ న్యూస్ :** బుడమేరు వరదల్లో నష్టపోయిన రైతుల మోటార్ ఇంజన్లకు నష్ట పరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. గురువారం రైతు సంఘము ఆధ్వర్యంలో పుట్టగుంట సచివాలయం సెక్రటరీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ పుట్టగుంట పరిధిలో 35 మంది రైతుల మోటర్లు బుడమేరు వరదల వలన నష్టపోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతుల మోటార్లకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు నేల మురళి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్కొక్క మోటర్ రిపేర్ చేయించాలంటే సుమారు 12000 వేల రూపాయలు ఖర్చు అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తూన్నరన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి,రైతు సంఘం నాయకుడు నీలం మురళీకృష్ణ రెడ్డి,స్థానిక రైతుల లచ్చిరెడ్డి ప్రసాదు, పరుచూరి కోటేశ్వరరావు, పామర్తి వెంకటేశ్వరరావు, తోట రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**కంచికచర్ల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలుఘనంగా నిర్వహించినట్లు గ్రంధాలయాధికారి అల్లూరు రామ చంద్రుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన గురువారం వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాల వేసి పాఠకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వాల్మీక రామాయణంగా అందరికీ తెలిసిన వాల్మీకంలో 23వేల శ్లోకాలు 7 కాండాలుగా విభజించబడి ఉన్నాయి అని అన్నారు. వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవి అని రామాయణం దాదాపుగా క్రీపూ 500 సంవత్సరాల క్రితం వ్రాసినట్లు తెలిపారు. ఈయన్ని సంస్కృతభాషకు ఆదికవిగా గుర్తిస్తారు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాఠకులు కట్ట బాలస్వామి, కుక్కమల్ల బాబూరావు,షేక్ బాజీ ,బ్రహ్మం,సీతారాముల,సత్యం తదితరులు పాఠకులు పాల్గొని ముందుగా వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



## భారీగా పెరిగిన హుండీ ఆదాయం

**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో గురువారం దేవాలయ మండపంలో కమిషనర్ వారి ఉత్తర్వులకు లోబడి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. సదరు హుండీ లెక్కింపు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ విజయవాడ వారి డిప్యూటీ చేయబడిన నందిగామ డివిజన్ ఇన్స్పెక్టర్ జి.పవన్ కళ్యాణ్ వారి పర్యవేక్షణలో జరుప బడినది.సదరు ఉండి లెక్కింపు ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ జంగాల వాసు, పాలక మండల సభ్యులు ఆలయ సిబ్బంది యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెనుగంచిప్రోలు శాఖ, హోంగార్డులు సేవా సమితి వారు,గ్రామస్తులు, మీడియా వారి సమక్షంలో ఉండి లెక్కింపు జరిగింది. వంద రోజులు గాను ఈ క్రింది విధంగా హుండీ ఆదాయము సాధారణ హుండీ ద్వారా 93,87,526 నిత్య అన్నదానం ట్రస్టుకు 9,97,490 వెరసిమొత్తంగాను 1,03,85,016 విదేశీ నగదు యు ఎస్ ఏ,ఈ యు ఆర్ రీజినట్టు వన్. టేబుల్స్ 20.మిశ్రమ బంగారు 000-065-000 మిశ్రమ.వెండి=001-050-000 శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఆదాయం లభించిందని ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్.బి.హెచ్ వి ఎన్ ఎస్ కిరణ్ కుమార్ తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జంగాల వాసు పాలకమండల సభ్యులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు









**కంచికచర్ల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** స్థానిక చెరువు కట్ట సమీపంలో బైపాస్ ఫ్లయి ఓవర్ దగ్గర హైదరాబాద్ వైపు వెళ్లుచున్న టీఎస్ 7 కేకే 3015 నెంబరు గల కారు సర్వీస్ రోడ్డు నుండి వచ్చిన ఏపీ 39 కేబి 1233 కారును వెనుక ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. పోలీసు వారు తెలిపిన సమాచారం మేరకు ఢీ కొట్టిన కారు బోల్తా పడింది. ఆ కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలు గాయాలయ్యాయి. విషయం తెలిసిన స్థానిక పోలీసు వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయాలైన వారిని విజయవాడ ఆంధ్ర ఆసుపత్రి కి తరలించారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి విక్కుర్తి ఆర్థిక సాయం



**కోడూరు, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదంలో కట్టుబట్టలతో మిగిలిన నక్కవానిదారి గ్రామస్తులు పచ్చ వీరబాబు కుటుంబానికి పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ వీవియర్ ట్రస్టు ద్వారా రూ. 15000 ఆర్థిక సాయం అందించారు.. కొద్దిరోజుల క్రితం పచ్చా వీరబాబు ఇల్లు పశువుల ఛావిడి షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతి కాగా ప్రమాదంలో ఇంటిలో సామగ్రి, ఆస్తి పత్రాలు, చావిడి లోని నాలుగు గేదెలు, మోటార్ సైకిల్, సైకిళ్ళు కాలి బూడిద వీరబాబు కట్టుబట్టలతో రోడ్డు మీద నిలబడ్డాడు.. అతని పరిస్థితి గురించి స్థానికుల ద్వారా తెలుసుకున్న శ్రీనివాస్ ఆ కుటుంబానికి ?15000 ఆర్థిక సాయాన్ని అందించారు.. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నేతలు పేద్ది భాస్కరరావు, బడే వీరబాబు, నష్టం బాపయ్య, శివరామ కృష్ణా, నాగమల్లేశ్వరరావు, వీవీ ఆర్ ట్రస్టు ప్రతినిధి విక్కుర్తి రాంబాబు, పులిగడ్డా చంద్ర భూపాటిన్నాంచారయ్య, ముసలయ్య, బర్మా బుజ్జి, ప్రతాప్, స్థానికులు దాసరి విజయ్, బసవయ్య, జరుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో సహకార సంఘాలకు ఎన్నికలు





**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** మోపిదేవిలో నూతన కేడీసీసీ బ్యాంకు భవనం ప్రారంభించిన మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, జేసీ గీతాంజలి శర్మ మోపిదేవి మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రాష్ట్రంలోని అన్ని సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి సహకార వ్యవస్థకు పునరుత్తేజం కలిగించనున్నట్లు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గురువారం మోపిదేవిలో రూ.కోటీ తొమ్మిది లక్షలతో నూతనంగా నిర్మించిన కేడీసీసీ బ్యాంకు మోపిదేవి శాఖ నూతన భవనాన్ని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జిల్లా జాయింట్ కలెక్టర్, కేడీసీసీ బ్యాంక్ పర్సన్ ఇంచార్జి గీతాంజలి శర్మ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రైతులకు విస్తృత సేవలు అందిస్తున్న సహకార వ్యవస్థను గత ఐదేళ్లలో నిర్వీర్యం చేశారని, అయితే అధికారులు కొంతమేరకు ఈ వ్యవస్థను రక్షించుకున్నారని తెలిపారు. ఈ సహకార వ్యవస్థకు మళ్ళీ పునరుజ్జీవం అందించేందుకు త్వరలో సహకార సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. బ్యాంకింగ్ వ్యవస్థలో రైతుల భాగస్వామ్యం కోసం భోగరాజు పట్టాభి సీతారామయ్య 1915లో చారిత్రాత్మకమైన కేడీసీసీ బ్యాంకును స్థాపించారని తెలిపారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది సహకార వ్యవస్థ అని తెలిపారు. కేడీసీసీ బ్యాంక్ రైతులకు వ్యవసాయ రుణాలతో పాటు విద్యా రుణాలు, గోల్డ్ రుణాలు అందిస్తోందని తెలిపారు. మోపిదేవిలో నిర్మించిన ఈ శాఖ నూతన భవనం కార్పొరేట్ బ్యాంకులకు సమానంగా అన్ని సౌకర్యాలు కలిగి ఉందని, రైతులు ఈ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ రైతాంగానికి విస్తృత సేవలు అందిస్తున్న సహకార వ్యవస్థపై గత ఐదేళ్లలో అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా త్రిసభ్య కమిటీలను నియమించి వాటినే రెన్యువల్ చేస్తూ గందరగోళ పరిస్థితి తెచ్చిందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు సహకార వ్యవస్థలో అనేక మార్పులు తెచ్చి సహకార రంగాన్ని పరిపుష్టం చేశారని, మళ్లీ గత ఐదేళ్లుగా అస్తవ్యస్తంగా మారిన సహకార వ్యవస్థకు నూతన ఉత్తేజం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, కేడీసీసీ బ్యాంకు జిల్లా సీఈఓ ఏ.శ్యాం మనోహర్, జీఎం బీ.ఎల్.చంద్రశేఖర్, ఏజీఎం జి.ప్రకాష్ రావు, చల్లపల్లి కేడీసీసీ బ్యాంకు శాఖ చీఫ్ మేనేజర్ యలవర్తి నగ రాజ కుమారి, మోపిదేవి కేడీసీసీ బ్యాంకు బీఎం సల్మా సుల్తానా సయ్యద్, ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, తహసీల్దార్ మేడపాటి శ్రీవిద్య, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, సహకార రంగ ప్రముఖులు పరుచూరి అంజియ్య, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటుమర్రి బాబా ప్రసాద్, సర్పంచ్ నందిగం మేరీరాణి, ఎంపీటీసీ కొమ్ము పవన్, కూటమి నాయకులు, పీఏసీఎస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు ఆధార్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలను గుర్తించి వారికి ఆధార కార్డులు, ఆర్ఫన్ సర్టిఫికెట్ల జారీకి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం ఆయన పెనమలూరు మండలం కానూరులోని జిల్లా మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో పిల్లల సంరక్షణ సంస్థలు, బాల్యవివాహాలు, పిల్లల లైంగిక వేధింపులు, బాల కార్మికులు, పిల్లల సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల సంరక్షణ సంస్థల్లో (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) రక్షణ పొందుతున్న పిల్లలందరూ చట్టం పరిధిలోకి రావాల్సిందేనని, దీనిపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. జువైనల్ జస్టిస్ చట్టం ప్రకారం నిర్వహిస్తూ పిల్లల సంరక్షణ సంస్థల్లో ఉంటున్న వారికి సరియైన సదుపాయాలు లేకుండా పిల్లలను ఉంచుకుంటూ, వారికి రక్షణ సంరక్షణ కల్పించకుండా ఉన్న ఆయా సంస్థల నుండి పిల్లలను తీసుకువచ్చి అన్ని వసతులు ఉన్న ఇతర పిల్లల సంరక్షణ సంస్థలకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిల్లల పోషణ స్థితిని సక్రమంగా పర్యవేక్షిస్తూ గృహ సందర్శనలు నిర్వహించాలని సిడిపిఓలు, సూపర్వైజర్లకు కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో ఐసిడిఎస్ పీడీ ఎస్ సువర్ణ, సిడిపిఓలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన కళలను పరిరక్షించాలి

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ప్రాచీన భారతీయ కళలను పరిరక్షించి భావితరాలకు అందించాలని స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. గురువారం సాయంత్రం ఘంటసాల మండలం చిట్టూర్పులో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కృష్ణా - గుంటూరు జిల్లాల స్థాయి తాళం భజన - మురళీ కోలాటం పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. గ్రామ పెద్దలు గుత్తికొండ వరప్రసాద్ - రాజ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అతిథులు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, ఒంగోలు ట్రిబుల్ ఐటీ మాజీ డీన్, అధికార భాష సంఘం రాష్ట్ర మాజీ సభ్యురాలు డాక్టర్ డీ మస్తానమ్మ,, అంతర్జాతీయ మహిళా సేవా సంస్థ చైర్మన్ జీ.అరుణశ్రీ, అంతర్జాతీయ మహిళా సేవా సంస్థ అధ్యక్షురాలు జయశ్రీ, తెలుగు యూనివర్సిటీ ప్రొఫెసర్ డైరెక్టర్ ఎం.మునిరత్నం నాయుడు అతిథులుగా విచ్చేసి ఉత్తమ కళా ప్రదర్శనలు ఇచ్చిన రెండు జిల్లాల కళాకారులకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రాచీన జానపద కళలు కోలాటం, భజనలు ప్రజల్లో సమైక్య భావన, శారీరక మానసిక ఆరోగ్యం అందిస్తాయన్నారు. ఈ సందర్భంగా యోగ టీచర్స్ మొవ్వ శేషప్రసన్న, నాగరాజు ఆధ్వర్యంలో పురిటిగడ్డ జడ్పీ హైస్కూల్, చల్లపల్లి పబ్లిక్



స్కూల్ విద్యార్థులు యోగాతో నృత్యం ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, యార్లగడ్డ శ్రీనివాసరావు, దాసరి సతీష్, ఇంగ్లీష్ అధ్యాపకులు హరికృష్ణ పాల్గొన్నారు.

# పల్లె ప్రాంతాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యం





## ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** పల్లె ప్రాంతాల అభివృద్ధి తమ కూటమి ప్రభుత్వం లక్ష్యమని పామరు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం వారం ఆయన పెదపారుపూడి మండలంలోని వానపాముల, వెంట్రప్రగడ, కొర్నిపాడు, మోపర్రు గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సిసి రోడ్లను అభివృద్ధి పరచడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. రానున్న కాలంలో గ్రామాల్లో నూరు శాతం సిసి రోడ్లు నిర్మించడం జరుగుతుందని, అనంతరం పక్కా డ్రైన్ ల నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యం లో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో ప్రజలకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోం దన్నారు. ప్రజల అవసరాలను తీర్చడం తమ కనీస బాధ్యతని పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చునని వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ సందర్భంగా జాతీయ గ్రామీణ హామీ ఉపాధి హామీ పథకం కింద దాదాపు 60 లక్షల రూపాయల మంజూరైన నిధులతో ఆయా గ్రామాలలో చేపట్టనున్న సిసి రోడ్లకు ఎమ్మెల్యే కుమార్ రాజా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి (చిన్ని), మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. సీతామహాలక్ష్మి, తహసిల్దార్ కె. రంగారావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎఇ షహనాజ్, పంచాయతీరాజ్ ఏఈ డి రామ్మోహన్ రావు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ ఎన్. స్ఫూర్తి లతోపాటు ఆయా గ్రామాల సర్పంచులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మిక సమస్యలను పరిష్కరించండి

**పామర్రు అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాకు గురువారం వినతిపత్రం అందజేశారు. పామర్రులోని శాసనసభ్యుల వారి కార్యాలయంలో కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, సభ్యులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందించారు. సంక్షేమ బోర్డును కొనసాగించాలని, గత ప్రభుత్వం తెచ్చిన 1214 మెమోను రద్దు చేయాలని, గతంలో క్లైమ్ లకు సంబంధించి స్క్రూట్ ని కమిటీ ఆమోదం తెలిపిన వాటికి బిల్లులు చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కే భాస్కర్, కోశాధికారి వి. పెదబాబు, పమిడిముక్కల మండలం అధ్యక్షుడు జహరుద్దీన్ ఖాన్ తదితరులు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

## తోట్లవల్లూరు హైస్కూల్లో యోగా, చెస్ సెలక్షన్ పోటీలు



**పామర్రు అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 17 సంవత్సరాల లోపు బాల బాలికలకు యోగ, చెస్ సెలక్షన్ పోటీలు జరిగాయి. ఈ పోటీలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ప్రారంభించగా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగానమ్మ తల్లి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**పామర్రు అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పెదపారుపూడి మండలం మోపర్రు గ్రామంలో గురువారం జరిగిన పలు కార్యక్రమాల్లో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని గంగానమ్మ తల్లి గుడి 11వ వార్షికోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్యే కుమార్ రాజా కు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** డిసెంబరు 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాదికార కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి బాబూ నాయక్ కక్షిదారులకు సూచించారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో రాజీ మార్గమే రాజా మార్గమని దీర్ఘకాలం కోర్టుల చుట్టూ తిరిగి కాల హరణం చేసుకోవడంతో పాటు కక్షలు పెంచుకొనే కంటే లోక్ అదాలత్ లో కేసులు పరిష్కారం చేసుకోవడం ఉత్తమ మార్గమన్నారు. రాజీ పడదగ్గ కేసులను కక్షి దారులు లోక్ అదాలత్ లో పరిష్కరించుకునే ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి బాబూ నాయక్ సూచించారు.

## క్షిపణి పరీక్ష కేంద్రంతో కృష్ణా జిల్లాకు మహర్దశ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గుల్లలమోద గ్రామంలో ఏర్పాటు కానున్న డీ ఆర్ డీ ఓ క్షిపణి పరీక్షా కేంద్రంతో అభివృద్ధి విషయంలో కృష్ణా జిల్లాకు మహర్దశ పడుతుందని పారిశ్రామికవేత్త వివీఆర్ ట్రస్టు అధ్యక్షుడు విక్కుర్తి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన డీ ఆర్ డీ ఓ సౌత్ ఇండియా సీసీఈ హెడ్ యాగయ్యను మర్యాదపూర్వ కంగా కలసి డీ ఆర్ డీ ఓ కేంద్రం కోసం చేసిన కృషిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీ ఆర్ డీ ఓ రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు ఆమోదించారని దీని కారణంగా గన్నవరం వద్ద డీ ఆర్ డీ ఓ అతిథి గృహం, శాస్త్రవేత్తల క్వార్టర్స్ నిర్మాణం జరగడంతో పాటు గన్నవరం నుంచి గుల్లలమోద వరకు రహదారుల అభివృద్ధి, మచిలీపట్నంలో కనెక్టివిటీ పెరుగుతుందని, అవనిగడ్డ నియోజకవర్గంలో మౌలిక వసతుల మెరుగుపడి కొత్త పరిశ్రమలు వస్తాయని, స్థానికంగా ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు, వ్యాపార అభివృద్ధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు.. తమిళనాడు రాష్ట్రం తూతుకూడి వెళ్ళిపోవాల్సిన ఈ ప్రాజెక్టు కోసం 2014 లో చంద్రబాబు ప్రభుత్వం కృషి చేయడంతో పాటు భూమి కేటాయించిందని, వైసీపీ హయాంలో రక్షణ శాఖ ప్రతిపాదనల విషయంలో సరైన స్పందన లేక పోవడంతో ప్రాజెక్టు పై నీలి నీడలు కమ్ముకున్నాయి.. తాజాగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం వాటిని క్లియర్ చేయడంతో ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో మళ్ళీ ప్రాజెక్టు పట్టాలెక్కిందని అన్నారు.. హైదారాబాద్ లోని డీ ఆర్ డీ ఓ ప్రాజెక్టు ఎంతో మంది యువకులకు ఉపాధి కల్పిస్తుందని, మరెందరో చిన్న చిన్న అనుబంధ పరిశ్రమలు పెట్టుకొని స్వయం ఉపాధి పొందుతున్నారని రాబోయే రోజుల్లో అలాంటి అవకాశాలే దివిసీమలో అందివస్తాయని శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తంచేశారు.. క్షిపణి పరీక్షా కేంద్రం నిర్మాణ పనులకు ఆమోదం తెలిపిన ప్రధాని నరేంద్ర మోడీకి, అందుకోసం కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విక్కుర్తి శ్రీనివాస్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లే అవుట్‌లలో పనులు



**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీరాం పురం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా శ్రీరాం పురం గ్రామంలో ఆర్ఎస్ నెంబర్ 393/4. 2ఎకరాల. 30 సెంట్ల వ్యవసాయ భూమిలో అక్రమంగా లే అవుట్ వేస్తున్నారు. పంచాయతీ గా నీ ఉడా పర్మిషన్స్. ఎటువంటి అనుమతులు లేకుండా తిరువూరు కు చెందిన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి ఈ లేఔట్లు వేస్తున్నట్లు సమాచారం... ఇటువంటి అక్రమ లేఔట్ల వేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు... దీనిపై పంచాయతీ కార్యదర్శి ఎం భాస్కర రావు ను వివరణ అడగ్గా మా దృష్టికి వచ్చిందని అక్కడ జరుగుతున్న పనులను ఆపివేశామని, ఎటువంటి అనుమతులు ఇవ్వ లేదని, అనుమతులు లేకుండా లేఅవుట్లు వేయరాదని తెలిపారు.

## కరకట్టపై రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు తొలగింపు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల మండల పరిధిలోని పాపవినాశనం గ్రామంలో కరకట్టపై రోడ్డుకు ఇరువైపులా చెట్లు అడ్డంగా పెరగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ రోడ్డులో ప్రయాణించే వాహనదారుటు ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. మలుపుల వద్ద మరింత ప్రమాదకరంగా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున పాపవినాశనం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో గురువారం టీడీపీ నేతలు కుంపటి చిట్టిబాబు, తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) పర్యవేక్షణలో చెట్లను తొలగించారు. అవనిగడ్డ నుంచి విజయవాడ వరకు అధికారులు చొరవ తీసుకుని కరకట్టపై రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## కిడ్నీ బాధితునికి దాతలు ఆర్థిక సహాయం



చల్లపల్లి మేజర్ న్యూస్ : గురువారం చల్లపల్లికి చెందిన కిడ్నీ బాధితుడు అబ్దుల్ సుభానికి పినిశెట్టి నిరంజన్ ఫ్రెండ్ సర్కిల్ రూ. 20,500లు ఆర్థిక సహాయం అందచేశారు. దాతలు మరింతగా స్పందించి సుభాని ఆపరేషన్ కోసం మరింతగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు తోట కనకదుర్గ, ఆకుల రవి, కాజా చేతన్ బాబు, డేవిడ్ గోల్కొండ, ఆకుల భరత్, సూదాని అనిల్ తదితరులు పాల్గొన్నారు

## గోపువానిపాలెంలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**పామర్రు అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం గోపువానిపాలెం గ్రామంలో గురువారం జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో చేపట్టనున్న సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మైనేని ఇందిర, కార్యకర్తలు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి సీపీ ఘన నివాళి



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు, పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యాన్ని సంకలనం చేసిన మహనీయులు వాల్మీకి మహర్షి, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే రామాయణ మధుర కావ్యాన్ని యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా సమాజానికి అందించారన్నారు. మొదటి సారిగా సంస్కృతంలో శ్లోకాలను రచించినందున వాల్మీకి మహర్షికి ఆది కవిగా, రామాయణానికి ఆది కావ్యంగా పేరు వచ్చిందన్నారు. రామాయణ మహాగ్రంథం ద్వారా మానవ కుటుంబ సంబంధాలను సమాజానికి తెలియజేశారని పేర్కొన్నారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని, రామాయణం స్ఫూర్తితో కుటుంబ, మానవతా విలువలను పెంపొందించుకొని ధర్మబద్ధంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు, ఏ.డి.సి.పి.లు, పోలీసు అధికారులు, సి.ఎస్.బి., సి.పి.ఓ. అధికారులు, సిబ్బంది పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళి అర్పించారు.

## కంచికచర్లలో..



**కంచికచర్ల అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు గ్రంధాలయాధికారి అల్లూరు రామచంద్రుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాల వేసి పాఠకులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. వాల్మీక రామాయణంగా అందరికీ తెలిసిన వాల్మీకంలో 23వేల శ్లోకాలు 7 కాండాలుగా విభజించబడి ఉన్నాయి అని అన్నారు. వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవి అని రామాయణం దాదాపుగా క్రీపూ 500 సంవత్సరాల క్రితం వ్రాసినట్లు తెలిపారు. ఈయన్ని సంస్కృతభాషకు ఆదికవిగా గుర్తిస్తారు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠకులు కట్ట బాలస్వామి, కుక్కమల్ల బాబూరావు, షేక్ బాజీ, బ్రహ్మం, సీతారాములు, సత్యం తదితరులు పాఠకులు పాల్గొని ముందుగా వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ..



హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ : బాపులపాడు మండలం బాపులపాడు గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్న వరం నియోజకవర్గం జనసేన పార్టీ రాష్ట్ర ఎలక్షన్ మీడియా కోఆర్డినేటర్ గరికిపాటి శివశంకర్, గన్నవరం సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ యడవల్లి పాండురంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరికిపాటి శివ శంకర్ మాట్లాడుతూ హిందూమతం యొక్క అత్యంత ముఖ్యమైన ఇతిహాసాలలో ఒకటైన రామాయణాన్ని రచించిన ప్రసిద్ధ హిందూ ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన జయంతిని హిందూ మతపరమైన పండుగగా జరుపుకుంటున్నామని, ఆయన జయంతి రోజునే పర్గత్ దివస్‌గా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటుంది అన్నారు. ధర్మ ప్రచారక్ యడవల్లి పాండు రంగారావు మాట్లాడుతూ ఆయన రాసిన రామాయణం హిందూ మతము యొక్క విశిష్టత గురించి భావితరాలకు వారసత్వంగా తీసుకెళ్లే భాధ్యత ప్రతి హిందువుకు ఉందని ఆయన తెలియజేశారు. అనంతరం ఆంజనేయస్వామి గుడి దగ్గర నుండి నారాయణ స్కూల్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయికృష్ణ కోలాటబృందం, వడ్డీల్లి లక్ష్మీ, బాపులపాడు మండల సహ కన్వీనర్ దావులూరి శ్రీహరి, ఎస్ఎస్ఎఫ్ కమిటీ సభ్యులు బొత్స వెంకటేశ్వరరావు, మురళి మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపురంలో ఘనంగా వాల్మీకి జయంతి



నందిగామ, అక్టోబర్ 17, మేజర్ న్యూస్: మండలం లోని రాఘవపురం గ్రామంలో ఘనంగా వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని రాఘవపురం గ్రామ ప్రజలు నిర్వహించారు. వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించి నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరస్వామిన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరస్వామిన్ మాట్లాడుతూవాల్మీకి జీవిత చరిత్ర అందరికీ ఆదర్శం అని, వాల్మీకి దైవాంశ సంభూతులని, ఆయన రచించిన రామాయణం ఇప్పటికీ భవిష్యత్ తరాలకు ఆదర్శమన్నారు. వీరాస్వామిన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాఘవపురం మాజీ సొసైటీ అధ్యక్షులు చెన్నుపాటి శివనాగేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు గోపు పూర్ణచంద్రరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఖమ్మంపాటిసత్యనారాయణ, వాల్మీకి అభిమాన సంఘం నాయకులు కృష్ణారాము, సోమవారం కృష్ణమూర్తి, కృష్ణా శంకర్ రావు, గ్రామ నాయకులు పెసరమల సుబ్రహ్మణ్యం, ఏసు, ఆశీ, వుపెల్లి దానయ్య, పరిమి హాజరయ్యా, కటారపు దాసు, వెంపాటి రాంబాబు పాల్గొన్నారు.

## విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో గురువారం ఉదయం మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వాల్మీకి రామాయణంగా పేరు గాంచిన వాల్మీకి మహర్షిని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం ఎంతైనా అవసరం ఉందని, ఈ తరం విద్యార్థిని, విద్యార్థులకు, ప్రతి ఒక్కరికి నాటి మహర్షి వాల్మీకి లాంటి గొప్ప వ్యక్తులను వారు చేసిన పనులను తెలియజేయడం అవసరమని తెలియజేశారు. ఈ వేడుకలలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు, ఎస్ ఈ (ప్రాజెక్ట్స్) సత్యకుమారి, అకౌంట్స్ ఆఫీసర్ సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వాల్మీకి జయంతి వేడుకలను జిల్లా గృహ నిర్మాణ సంస్థ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.వెం కట రావు వాల్మీకి చిత్ర పటానికి పూలమాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జగ్గయ్యపేట మండల పరిషత్ ప్రాథమిక మెయిన్ పాఠశాలలో



**జగ్గయ్యపేట, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** మండలంలో గండ్రాయి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక మెయిన్ పాఠశాలలో వాల్మీకి జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు మాట్లాడుతూ భారతీయులు పరమ పవిత్రంగా భావించే రామాయణం దాని సృష్టికర్త వాల్మీకి జీవిత చరిత్ర ను పిల్లలకు వివరించటమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, కృష్ణంరాజు, ఆయా వెంకటరావమ్మ తదితరులు పాల్గొన్నారు.

### పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో..



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మం డల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మార్కపుడి గాంధీ నేతృత్వంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మార్కాపూడి గాంధీ మాట్లాడుతూ భారతీయులు పరమ పవిత్రంగా భావించే రామాయణం దాని సృష్టికర్త వాల్మీకి జీవిత చరిత్రను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీను, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గ్రేడ్1 బ్రాంచ్ గ్రంథాలయంలో..



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక గ్రేడ్1 బ్రాంచ్ గ్రంథాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం గ్రంథాలయ అధికారి ప్రభుదాస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథ పాఠకులు, డీఎస్సీ విద్యార్థులు పాల్గొని వాల్మీకి జీవన విశేషాలు గుర్తు చేసుకున్నారు.. ఒక వేటగాడిగా మొదలై వాల్మీకి మహర్షిగా మారిన క్రమం యువతకు ఆదర్శం కావాలని వక్తలు అన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999